క్లుప్తంగా

ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ అండ

● ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి



జనగామ: ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ పండగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఏక్ మినార్ మసీద్ అధ్యక్షుడు ఎండీ జమాల్ షరీఫ్ స్వగృహానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జనగామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామని, మైనార్టీ సోదరులు ఎల్లవేళలా తన వద్దకు రావచ్చని చెప్పారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన నితిన్ పండేరి, సీఐ దామోదర్ రెడ్డి, జమాతుల్ ఉమ్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్, ఇద్రిస్, సలామ్, తహసీన్, కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొడకండ్ల: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో రూ.7 లక్షలతో నిర్మించనున్న ఆసురఖాన, రామవరంలో రూ.3లక్షలతో చేపట్టే ఈద్గా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్, ఇన్‌చార్జ్ ప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్ పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మత సామరస్యం



జనగామ రూరల్: గానుగుపహాడ్ గ్రామంలో రంజాన్ పర్వదిన సందర్భంగా సోమవారం ఎండీ యాకూబ్.. హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. అల్లా, శ్రీరాముడి ఆశీస్సులతో ఎప్పుడూ కుల మత బేదాలు లేకుండా ఇలాగే కలిసి మెలిసి అన్నదమ్ములుగా ఉండాలని ఆయన కోరారు.

'చలో ఢిల్లీ'కి తరలిన విశ్వబ్రాహ్మణులు



జనగామ రూరల్: అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన విషయం తెలిసిందే. 42 శాతాన్ని పార్లమెంటులో ఆమోదింపజేయడం కోసం ఈనెల 2వ తేదీన తలపెట్టిన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి జనగామ నుంచి విశ్వబ్రాహ్మణులు సోమవారం తరలివెళ్లారు. విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు దీగోజు నరసింహాచారి, కార్పెంటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు దీగోజు సాంబచారి, బత్తోజు సిద్ధిరాములు, చెల్లోజు నవీన్‌చారి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



చిల్పూరు: శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ నరేశ్ ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న 2005–06 10వ తరగతి పూర్వవిద్యార్థులు తోటి మిత్రుడి కుమార్తె పేర పోస్టాఫీస్‌లో సుకన్య యోజన అకౌంట్‌లో రూ.75వేలు జమ చేసి చెక్కును మృతుడి భార్యకు అందజేశారు. సాంబరాజు, నాగార్జున, శ్రీకాంత్, సురేష్, రవి, కృష్ణ, సతీష్, అనూష, భవాని, కొయ్యడ రాందాసు, రంగు రమేష్ ఉన్నారు.

డప్పుల అందజేత



జనగామ రూరల్: గోపిరాజుపల్లి గ్రామంలో తోటపల్లి మల్లమ్మ ఎల్లయ్య జ్ఞాపకార్థంగా తోటపల్లి లక్ష్మీనర్సిరెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో మండల్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలువురికి డప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శేఖర్, కదకంచి కొమురయ్య, బుస్స మోహన్ రెడ్డి, మ్యాకల సిద్దులు, లింగాల విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనగామ: డీసీపీ, కలెక్టర్ అలాయ్‌బలాయ్



పాలకుర్తి టౌన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



జనగామ: ముస్లింలతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ఘనంగా రంజాన్

జనగామ/సాక్షి నెట్‌వర్క్: నెలవంక దర్శనంతో మొదలైన ఉపవాస దీక్షలు.. రంజాన్(ఈద్ ఉల్ ఫితర్) పండుగతో ముగిశాయి. ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి సోమవారం రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆత్మీయంగా అలాయ్ బలాయ్ తీసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మతసామరస్యాన్ని చాటుతూ, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రంజాన్ పండగను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు ఏసీపీ చేతన్ నితిన్ పండేరీ పర్యవేక్షణలో సీఐదామోదర్ రెడ్డి, ఎస్సైల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు.

కలెక్టర్ ప్రత్యేక ప్రార్థనలు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జనగామ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువు ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రార్థనలు చేసిన అనంతరం, డీసీపీ, ఏసీపీ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ముస్లింలు ఆయనను మార్యద పూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు

రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరుకుల పండగ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ రిజ్వాన్ భాషాతో పాటు మత పెద్దలు, ముస్లింలను కలిసి అలాయ్‌బలాయ్ తీసుకున్నారు.

ఏఎంసీ చైర్మన్..

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెంచారపు బుచ్చిరెడ్డి, జమాల్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తిటౌన్/కొడకండ్ల: ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల మండలంలోని ఈద్గాల్లో యశస్విని రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



రఘునాథపల్లి: ఫతేషాపూర్ శివారు ఈద్గాలో ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



జఫర్‌గఢ్‌లో..



జనగామ: కలెక్టర్‌తో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



నర్మెట: ఈద్గా వద్ద ప్రార్థనల్లో ముస్లింలు



జనగామ: సెల్ఫీ తీసుకుంటున్న చిన్నారులు



జనగామ: ముస్లింలతో సీఐ, ఎస్సైలు, పోలీసులు



బచ్చన్నపేటలో..



చిల్పూరులో..



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రార్థన చేస్తున్న ముస్లింలు



జఫర్‌గఢ్: ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు

అండర్ బ్రిడ్జి దారి తెరిపించండి



ఎమ్మెల్యేకు బొకే అందజేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని అండర్ బ్రిడ్జి కింది నుంచి వెళ్లే దారి రైల్వే అధికారులు మూసి వేయడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్యను కలిసి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్‌రెడ్డి, కడారి రవి, పేర్ని రవి, నీలం యువరాజ్‌లతో కలిసి వారు హనుమకొండలో ఎమ్మెల్యే, ఎంపీని కలిసి సమస్య వివరించారు. దారి మూసివేయడంతో పలు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. గేటు వద్ద పావుగంట వేచి చూడాల్సి వస్తుందని, విద్యార్థులు సమయానికి పాఠశాలలకు వెళ్లలేక పోతున్నారన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ సానుకూలంగా స్పందించారని, రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. అన్నపు రంజిత్, పల్లపు మురళి, నరసింహ, ఎల్లేష్, రాజశేఖర్, నరసింహ, సహదేవ్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

'కాశీంనగర్ సమస్యలపై రాజయ్య మాట్లాడటం సిగ్గుచేటు'

స్టేషన్‌ఘన్‌పూర్: రంగరాయగూడెం శివారు కాశీంనగర్‌లోని సమస్యలపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య మాట్లాడటం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తోట వెంకన్న అన్నారు. రంగరాయగూడెం గ్రామంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా రాజయ్య పనిచేశారని, అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆరోజుల్లో ఏనాడు కాశీంనగర్ సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. కాశీంనగర్ అభివృద్ధికి నోచుకోక పోవడానికి ప్రధాన కారణం రాజయ్యనేనని అన్నారు. కాశీంనగర్ సమస్యలు ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టిలో ఉన్నాయని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని చెప్పారని, అతిత్వరలోనే సమస్యలు పరిష్కారం చేసేలా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాజయ్య అసత్యపు ఆరోపణలు, ప్రచారాలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

సామాజిక చైతన్యంలో కవులు కీలకం

● కవి డాక్టర్ పొరెడ్డి రంగయ్య



సమ్మేళనంలో పాల్గొన్న కవులు

జనగామ రూరల్: సామాజిక చైతన్యంలో కవులు కీలకమని, సమాజంలో నెలకొన్న సమస్యలపై తమ కవితల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను జాగృతం చేస్తూ ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని ప్రముఖ కవి పొరెడ్డి రంగయ్య అన్నారు. సోమవారం టీఎస్ యూటీఎఫ్ జనగామ శాఖ ఆధ్వర్యాన జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో సామాజిక కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి పొట్లబత్తిని భాస్కర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రంగయ్య హాజరై మాట్లాడారు.. సామాజిక కవి సమ్మేళనాలు ఉపాధ్యాయ సంఘాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమ్మేళనంలో 42 మంది కవులు పాల్గొని వారి కవితలను వినిపించారు. అనంతరం కవులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, గుండె కనకయ్య ,లక్ష్మణ్, కృష్ణమూర్తి ,శ్రీహరి, యాదవ రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు తదితర కవులు పాల్గొన్నారు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

● వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ నర్సయ్య

పాలకుర్తి: మండు టెండల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు బమ్మెర యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అన్నారు. మండలంలోని బమ్మెర గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ ప్రారంభించి మాట్లాడారు. ఫ్రెండ్స్ పరపతి సంఘం సభ్యులు జంపాల రాజు, పెంతల సోమన్న, జి. రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో..

జనగామ రూరల్: పట్టణంలోని స్వర్ణ కళామందిర్ రోడ్డులో తుల్జా భవానీ లేడీస్ ఎంపోరియం యజమాని సల్ల రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జనగామ అమ్మ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు వంగ భీమ్‌రాజ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేయాలన్నారు. సల్ల రాకేష్, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మద్దెల కార్తీక్ ,లకన్ సింగ్, చాడ బబ్లు, ఆశిష్ కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

బచ్చన్నపేట: చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేరిపోతుల మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గంధమల్ల భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూగర్భ జలాలు పడిపోయి సాగునీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. కరువుతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతుంటే స్థానిక నాయకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పేదలకు అధికారం దక్కాలంటే బహుజన సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కర్రె సాగర్, మహేష వెంకటేష్, నవీన్, సంజయ్, ప్రదీప్, మిన్ను, బంద్రు తదితరులకు కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షుడు చిలుముల అర్జున్, ఉపాధ్యక్షురాలు నవనీత, రమేశ్, ఆనంద్, మహేష్, వెంకటేష్, నవీన్ పాల్గొన్నారు.

కాశీంనగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

● మాజీ ఎమ్మెల్యే రాజయ్య



మాట్లాడుతున్న రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రంగరాయగూడెం శివారు కాశీంనగర్‌లో నెలకొన్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా రాజయ్య ముందుగా స్టేషన్‌ఘన్‌పూర్ ఈద్గాలో ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం దయా, దానగుణాలకు, మతసామరస్యానికి ప్రతీక అన్నారు. కాగా, స్టేషన్‌ఘన్‌పూర్ ఈద్గా అభివృద్ధి కోసం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ముస్లింతో అలాయ్ బలాయ్ తీసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కాశీంనగర్ సందర్శన

రంజాన్ సందర్భంగా రంగరాయగూడెం శివారు మారుమూల ప్రాంతమైన కాశీంనగర్‌ను ఆయన సందర్శించారు. ముందుగా ముస్లీంలతో కలిసి రంజాన్ ప్రార్థన చేసిన అనంతరం పలు ఇళ్లను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాశీంనగర్‌కు రంగరాయగూడెం నుంచి రోడ్డు సమస్య ఉందని, ఇళ్ళు, సీసీ రోడ్లు, డ్రెయినేజీల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలుపుతూ కాశీంనగర్ వాసులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కాశీంనగర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు షేక్ రంజాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాజయ్య మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల అంటూ హంగామా చేస్తున్న నాయకులకు కాశీంనగర్‌లో పేదలు కనిపించడం లేదా అన్నారు. బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, నాయకులు కనకం గణేష్, ఆకుల కుమార్, ఎండీ.మైబుపాషా, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

బచ్చన్నపేట: కొడవటూర్ గ్రామంలోని స్వయంభూ సిద్ధేశ్వరాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పాఠశాలలకు సెలవు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అభిషేకాలు, గోత్ర నామ తదితర పూజలు చేశారు. ఆలయంలోని పుట్టు శివలింగ దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహణాధికారి చిందం వంశీ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పూజా కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, సిబ్బంది నూకల లక్ష్మీకాంత్‌రెడ్డి, బండారి శ్రీనివాస్, గంగం భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాక్‌పై వాహనాలు.. రైలు రాకతో ఆందోళన

గేట్ వద్ద త్రుటిలో తప్పిన ప్రమాదం



రైల్వే ట్రాక్ వద్ద ఓ వైపు తెరిచి ఉన్న గేట్

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని కంచనపల్లి రైల్వే గేట్ వద్ద త్రుటిలో ప్రమాదం తప్పింది. సోమవారం రాత్రి ట్రాక్‌ల వద్ద ఓ వైపు గేట్ మూసి ఉండగా, మరో వైపు తెరిచి ఉంది. రఘునాథపల్లి వైపు గేట్ తెరిచి ఉండటంతో వాహనదారులు ట్రాక్ మీదకు వచ్చారు. అవతలి గేట్ మూసి ఉండటంతో ఏం చేయాలో పాలుపోక ట్రాక్‌పై ఆగిపోయారు. అదే సమయంలో రైలు వస్తుండటం, అక్కడున్న వారు అరవడంతో అప్రమత్తమైన వాహనదారులు తిరిగి వెనక్కి వెళ్లారు. ట్రాఫిక్ తక్కువగా ఉండటం , సకాలంలో వెనక్కి వెళ్లడంతో ప్రమాదం తప్పింది. ఈ సంఘటన సాంకేతిక కారణాల వల్లే రెండు వైపులా గేట్ క్లోజ్ కాలేదని రైల్వే సిబ్బంది తెలిపారు. కాగా, ఈ సంఘటనను స్థానికులు వీడియో తీసి పలు వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది.

పరామర్శ

రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత లింగాల నరసింహారెడ్డి (90) ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం విదితమే.. సోమవారం గ్రామంలో జరిగిన దశదిన కర్మలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, లింగాల సతీష్‌చందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

లింగాలఘణపురం: నవాబుపేట కోదండ రామస్వామి ఆలయంలో ఈ నెల 6వ తేదీన జరిగే శ్రీరామ నవమి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను సోమవారం హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏడాదికోసారి ఘనంగా నిర్వహించే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈఓ లక్ష్మీప్రసన్న కోరారు.

సీపీఎం జాతీయ మహాసభల ప్రతినిధిగా కనకారెడ్డి



జనగామ రూరల్: తమిళనాడు రాష్ట్రం మధురైలో ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్న సీపీఎం జాతీయ మహాసభల ప్రతినిధిగా జిల్లా కార్యదర్శి ఎం.కనకారెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మధురైలో జరిగే జాతీయ మహాసభలకు దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి ప్రజా ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. దేశంలో నరేంద్ర మోదీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించేందుకు మహాసభలు వేదిక కాబోతున్నాయని అన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం

పాలకుర్తి టౌన్: వల్మిడి సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఈనెల2 నుంచి 12వ తేదీ వరకు జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు అయింది. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులుక చలువ పందిళ్లు, విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాటు చేపట్టారు. ఈనెల 6వ తేదీన జరిగే సీతారామచంద్రస్వామి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఓ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆలయానికి వెండి తీర్థపాత్ర వితరణ

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన చిలగాని కైలాసం–శశిరేఖ, శ్రీనివాస్–కల్పన దంపతులు 186 గ్రాముల వెండి తీర్థపాత్రను ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుల సమక్షంలో ఆలయానికి అందజేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు రవీందర్‌శర్మ, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మైక్ సెట్ బహూకరణ

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు, మండంలోని వావిలాల గ్రామానికి చెందిన మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గంట రవీందర్ సోమవారం మైక్ సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రయాణికులకు బస్టాండ్ నుంచి బస్సుల సమాచారం తెలియజేయడానికి మైక్‌సెట్ అందించినట్లు తెలిపారు. ఎస్సై మేకల లింగారెడ్డి, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, సభ్యులు తండ మల్లయ్య పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన హరితహారం మొక్కలు

తరిగొప్పుల: ప్రభుత్వ హరితహారం పథకంలో భాగంగా ప్రతీ గ్రామపంచాయతీకి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. మండలకేంద్రంలో నుంచి జనగామ వైపు వెళ్లే మార్గంలో అక్కరాజుపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. రోడ్డు ప్రక్కనే ఉన్న పంట పొలాలను చదును చేసుకునే రైతులు పిచ్చిమొక్కలతో పాటు హరితహారం మొక్కలకు సైతం నిప్పు పెడుతున్నారు.

అన్నదానం

దేవరుప్పుల: పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని సీతారాంపురం అనాథ శరణాలయంలో స్థానిక వీఆర్ఏ మహమ్మద్ ఖాజాబీ జ్ఞాపకార్థంగా ఆమె కుటుంబ సభ్యులు ఉదయం పాయసం, మధ్యాహ్నం అన్నదానం చేశారు. కుమారులు యాకూబ్ పాషా,నజీర్ మియా, ఆసియా, హసీనా, నజీర్ హైమద్, సల్మా యాసిన్ పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

చిల్పూరు: ఫత్తేపూర్ గ్రామంలో సోమవారం గుగులోత్ శంకర్ ఇంట్లో విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో మంటలు లేచి సామగ్రి దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే ఇంటికి తాళం వేసి బావి వద్దకు శంకర్ వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో ఇంట్లో నుంచి పొగలతో పాటు మంటలు లేచాయి. గమనించిన చుట్టుపక్కల వారు మంటలను ఆర్పుతూ శంకర్‌కు సమాచారం అందించారు. అతను వచ్చే సరికే ఇంట్లోని రూ. లక్ష నగదు, రెండు తులాల బంగారం, రెండు బస్తాల బియ్యం కాలిపోయాయి. రూ.3 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు.

రాజ్‌కుమార్‌కు అవార్డు

చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ సోమవారం హైదరాబాద్‌లోని బేగంపేట ప్లాజా హోటల్‌లో నిర్వహించిన పూర్ణ నంది తెలుగు తేజం 2025 అవార్డును మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి చేతుల మీదుగా అందుకున్నారు. ఇంటర్నేషనల్ హెయిర్ స్టైలిస్ట్‌లో 20 ఏళ్ల అనుభవంతో ప్రస్తుతం టెక్నికల్ ట్రెనింగ్ ఎగ్జిక్యూటివ్‌గా రైస్టాన్జర్ సెలూన్ అండ్ ఎస్‌బీటీ సెలూన్ అకాడమీ సీఎండీగా పనిచేస్తున్నారు. దీన్ని గుర్తించిన తెలంగాణ కల్చర్ అండ్ లివింగ్ ఆర్ట్స్‌క్రియేషన్ వారు పూర్ణ నంది తెలుగు తేజం అవార్డును రాజ్‌కుమార్‌కు అందజేశారు.